ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మహబూబ్‌నగర్ : fb.com/vaartha

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-12-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 328 పేజీలు: 8+4 వెల: 6.50

నేడు సిఎంతో సినీ ప్రముఖుల భేటీ 2
శ్రీతేజ్ కుటుంబానికి రూ. 2 కోట్ల సాయం 3

# 'తునికి' ఆదర్శం


## సేంద్రియ సేద్యంతో చరిత్ర సృష్టించిన మెదక్ రైతులు

## వారిని ఢిల్లీలోని తన ఇంటికి అతిథులుగా ఆహ్వానించిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్



మెదక్ జిల్లా తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో బుధవారం మొక్కను నాటుతున్న ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** మెదక్ జిల్లాలో 655 మంది రైతులు సేంద్రీయ సేద్యం చేపట్టి దేశంలోనే చరిత్ర సృష్టించారని భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ అన్నారు. బుధవారం మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలోని తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ప్రకృతి, సేంద్రీయ రైతు సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ మాట్లాడుతూ ఈ గ్రామం చిన్నది కాదని, తనకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ గ్రామ రైతులు సేంద్రీయ సాగులో తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి, మార్పు సాధించిందని కితాబు ఇచ్చారు. ఈ గ్రామ సేంద్రీయ సాగు రైతులందరూ మూడు రోజుల పాటు ఢిల్లీలో తన స్వగృహానికి అతిథులుగా రావాలన్నారు. తనకు ఈ 655 మంది సేంద్రీయ రైతులు, తునికి గ్రామ రైతులు ప్రత్యేక అతిథులని, వారిని మూడు రోజుల పాటు ఢిల్లీలో అతిథ్యం ఇస్తున్నానన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వికాసానికి, జై జవాన్.. జై కిసాన్ నినాదంతో లాల్ బహదుర్ శాస్త్రి, జై జవాన్.. జై కిసాన్.. జై విజ్ఞాన్ నినాధంతో >>2



వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని 'సదైవ్ అటల్' వద్ద నివాళులర్పించిన ప్రధాని మోడీ 2

## వాజ్‌పేయికి ఘనంగా శతజయంతి నివాళులు

# క్రైస్తవ, దళిత, గిరిజనులకే ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యం

## ఉపాధి హామీ పథకానికి మెదక్ చర్చి నిర్మాణమే స్ఫూర్తి

## రూ.750 కోట్ల పనులకు శంకుస్థాపనలు: సిఎం రేవంత్



బుధవారం మెదక్ చర్చిలో ముఖ్యమంత్రి రేవంత్‌ను ఆశీర్వదిస్తున్న బిషప్ రూబెన్ మార్క్

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్లలో క్రిస్టియన్, దళిత, గిరిజనులకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మెదక్ జిల్లాలో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. ముందుగాప్రసిద్ధి గాంచిన ఏడుపాయల దేవాలయానికి చేరుకొని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మెదక్ నియోజకవర్గ పరిధిలో రూ.750 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రూ.35 కోట్లతో ఏడు పాయలలో బీటీ రోడ్లు, డివైడర్, హైమాస్క్ లైట్ల ఏర్పాటు, రూ.45.32 కోట్లతో నియోజకవర్గపరిధిలోని గిరిజన తండాల రోడ్ల నిర్మాణం, రూ.7.44 కోట్లతో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణ పనులు, శతాబ్ది >>2



జానీ మాస్టర్ కేసు:

## ఛార్జిషీటు దాఖలు చేసిన పోలీసులు

**హైదరాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** ఫోక్సో కేసులో గత సెప్టెంబర్ నెలలో అరెస్టయిన టాలీవుడ్ సీనియర్ కొరియోగ్రాఫర్ షేక్ జానీ పాషా అలియాస్ జానీ మాస్టర్‌పై నార్సింగి పోలీసులు కోర్టులో ఛార్జిషీట్ దాఖలు >>2

# కెటిఆర్ ఆదేశాలతోనే 55 కోట్లు బదలీ

## ఎసిబి విచారణలో ఐఎఎస్ దానకిషోర్ వెల్లడి

## కెటిఆర్, అర్వింద్, బిఎల్‌ఎన్‌కు రేపో మాపో నోటీసులు



**హైదరాబాద్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేస్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఫిర్యాదిదారుగా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి దానకిషోర్‌ఎసిబి అధికారుల ఎదుట నాటి ఘటనలను పూసగుచ్చినట్లు వివరించారని తెలిసింది. అప్పటి మున్సిపల్ పరిపాలనా శాఖ మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకే 55 కోట్ల రూపాయల నిధులను ఫియో ఎస్ నెక్స్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థకు బదలాయించినట్లు ఆయన తన వాంగ్మూలంలో పేర్కొనట్లు తెలిసింది. హెచ్ఎండిఎకు చెందిన ఈ నిధులు హిమాయత్‌నగర్‌లోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు నుంచి లండన్‌కు చెందిన విదేశీ సంస్థ ఖాతాకు బదిలీ అయ్యాయని, ఇదంతా కెటిఆర్ ఆదేశాల మేరకే జరిగిందని, ఈ సందర్భంగా ఎలాంటి నిబంధనలు పాటించని మాట నిజమేనని ఆయన ఎసిబికి వెల్లడించినట్లు తెలిసింది. దానకిషోర్ వాంగ్మూలంతో ఈ >>2

## ప్రవేశ పరీక్ష లేకుండానే

# ఇంటర్, డిగ్రీ ప్రవేశాలు

## 2025-26 నుంచి గురుకులాల్లో అమలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు25:** సంక్షేమ గురుకులాల్లో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు తెలంగాణ ప్రభుత్వం సరికొత్త విధానానికి నాంది పలకనుంది. ఇకపై పది పాసైతే చాలు నేరుగా గురుకుల సొసైటీలు ఇంటర్‌లో ప్రవేశాలు కల్పించనున్నాయి. అలాగే బ్యాక్‌లాగ్ సీట్ల ఖాళీల సమస్య లేకుండా చర్యలు చేపట్టాయి. ఈ మేరకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసింది. ఎలాంటి ప్రవేశ పరీక్ష నిర్వహించకుండానే నేరుగా గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలు కల్పిస్తాయి. 2025-26 విద్యాసంవత్సరం నుంచి ఈ విధానం అమలులోకి రానుంది. గురుకుల ఇంటర్, డిగ్రీ కాలేజీల్లో ప్రత్యేక ప్రవేశ పరీక్ష లేకుండా నేరుగా అడ్మిషన్లు కల్పిస్తారు. అనంతరం ఖాళీగా ఉన్న సీట్లకు దరఖాస్తులు స్వీకరించి బ్యాక్‌లాగ్‌లు లేకుండా ప్రవేశాలు కల్పిస్తారు. ఈ దిశగా ఇప్పటికే ఎస్సీ గురుకుల సొసైటీలో ఇంటర్ ప్రవేశాలకు చేపట్టిన పైలట్ ప్రాజెక్టు సత్ఫలితాలను ఇవ్వడంతో అన్ని గురుకులాల్లో అమలుచేయాలని సొసైటీలు నిర్ణయించాయి. బీసీ గురుకులాల్లో వచ్చే విద్యాసంవత్సరం >>2



